## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**భువనగిరి :** పట్టణ కేంద్రంలో రోడ్డు పనులు చేపడతున్నందున బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాయి కన్వెన్షన్, బహర్‌పేట, వైఎస్సార్ గార్డెన్ వెనకసైడ్, మెయిన్‌రోడ్ హైదరాబాద్ చౌరస్తా వరకు, సితార వైన్స్, జలీల్‌పురా, తాతానగర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు ఆయా ప్రాంతాల్లో ఏర్పడే విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

### సివిల్ సర్వీసెస్ క్రీడాపోటీల్లో ఉపాధ్యాయుడి ప్రతిభ

**రాజాపేట :** హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ ఉద్యోగస్తుల క్రీడా పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా మంగళవారం నిర్వహించిన 800 మీటర్ల పరుగు పందెంలో రాజాపేట మండలంలోని దూదివెంకటాపురం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు చింతమల్ల విజయ్‌కుమార్ ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ఆయనను మండల విద్యాధికారి చందా రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, తోటి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

### ఉపాధ్యాయులకు సన్మానం

**మోత్కూరు :** మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, జన విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు సూరోజు తిరుపతయ్య జ్ఞాపకార్థం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలతో కప్పి సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమేష్‌చంద్ర, ఉపాధ్యాయులు కరుణాకర్, వెంకటేశ్వర్లు, భవాని, మహేష్ పాల్గొన్నారు.

### రోడ్డు పనులు పూర్తిచేయాలి

**అడ్డగూడూరు :** శాలిగౌరారం మండలం గురుజాల- అడ్డగూడూరు మండలం చౌల్లరామారం వరకు డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బుర్ర అనిల్ , సీపీఎం మాజీ మండల కార్యదర్శి వల్లంభట్ల శ్రీనివాసరావు, బండి నర్సింహాస్వామి , సోమల్లు, నర్సయ్య, నాగయ్య, భద్రయ్య, సతీష్ పాల్గొన్నారు.

### మరమ్మతులు చేపట్టాలి

**రామన్నపేట :** గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య డిమాండ్ చేశారు. చిట్యాల- భువనగిరి రోడ్డుపై ఇంద్రపాలనగరం శివారులో ప్రమాదకరంగా ఉన్న గుంతలను మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో మీర్ ఖాజా అలీ, ఎండీ రశీద్, గొరిగె సోములు, గన్నెబోయిన విజయభాస్కర్, శానగొండ వెంకటేశ్వర్లు, జనపాల లక్ష్మన్, గుండాల ప్రసాద్, పావిరాల మత్స్యగిరి,పాల్గొన్నారు.

### దంతూరులో మావో వర్ధంతి

**భూదాన్‌పోచంపల్లి :** మండలంలోని దంతూర్ గ్రామంలో మంగళవారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమక్రసీ ఆధ్వర్యంలో మావో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమక్రసీ నాయకుడు పగడాల శివ నాయకులు పోతగల్ల నర్సింహ, గోరుకంటి ముత్యాలు, పాక లింగస్వామి, పగడాల సతీష్, సత్తయ్య, ఉడుతల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక

**చౌటుప్పల్ :** మున్సిపాలిటీలో చేపట్టిన వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు దక్కేలా పారిశుద్ధ్య కార్మికులు కృషి చేయాలన్నారు. అనంతరం ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు బహుమతులు అందజేశారు. అనంతరం కార్మికులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, ఏవో రవీందర్, దీప, హనుమాన్‌ప్రసాద్, రేణుకుమార్, కవిత, తదితరులు పాల్గొన్నారు.

### లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

**మోత్కూరు :** జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మోత్కూరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ సి.వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 13న అన్ని రకాల కోర్టులలో జాతీయ లోక్ అదాలత్, న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపా రు.

### చెక్కు అందజేత

**భూదాన్‌పోచంపల్లి :** మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వారాల కొండల్‌రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును మంగళవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతుల వెంకటేశం, సంతోష్‌యాదవ్, సరసాని వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా కవి కాళోజీ నారాయణరావుకు నివాళి

**భూదాన్‌పోచంపల్లి :** పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, ప్రిన్సిపల్ సురేశ్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు సాయివర్ధన్, జ్యోతి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తెలంగాణ భాష, యాసను కాపాడుకోవాలి**

తెలంగాణ భాష, యాసను కాపాడుకోవాలని మండల విద్యాధికారి పి. ప్రభాకర్ అన్నారు. ప్రజా కవి కాళోజీ జయంతిని పురస్కరించుకుని మంగళవారం మండల పరిధిలోని జూలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాహిత్యంలో పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మనోహర్, వీరాచారి, ఎస్. సునిత, సునిత, విజయలక్ష్మి, సత్యనారాయణ, మంజుల, సుమణి, కవిత పాల్గొన్నారు.

**ఆలేరు:** ఆలేరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి తహసీల్దార్ ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ అశోక్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది నివాళులర్పించారు.

**ఆత్మకూరు(ఎం):** మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లో మంగళవారం ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ లావణ్య, ఎంపీడీఓ జె. రాములు సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి, ఏపీఓ బొడిగె రమేష్, సిబ్బంది సుదర్శన్‌రెడ్డి, ప్రదీప్, శేఖర్, సంజీవ, కాసోజు రవికుమార్, రమేష్ పాల్గొన్నారు.

**కాళోజీ నారాయణరావు జయంతి**

**అడ్డగూడూరు :** మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎంపీడీఓ శంకరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రేమలత, సిబ్బంది పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట రూరల్:** మండలంలోని మల్లాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, వినోద్ కుమార్, సురేందర్, మనోహర్, సంగీత ఉన్నారు.



ఆలేరు : కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు, సిబ్బంది



చౌటుప్పల్ : మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు



యాదగిరిగుట్ట రూరల్: మల్లాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..



భూదాన్‌పోచంపల్లి : జెడ్పీ ఉన్నత పాఠశాలలో కాళోజీకి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మోత్కూరు : కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



రామన్నపేట : కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

**మోత్కూరు :** ప్రజా కవి కాళోజీ నారాయణరావు ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మంగళవారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు కూతాడి అంజయ్య, బిరుదు శ్రీనివాస్, చింత చెన్నయ్య, గొలుసుల శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

**ప్రజా భారతి సాహిత్య సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో**

ప్రజా భారతి సాహిత్య సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజా భారతి మండల అధ్యక్షుడు బోళ్ల హన్మంతు, సామాజిక సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి బయ్యాని వెంకటేశ్వర్లు, కోశాధికారి వారాల యాదగిరి, మాజీ అధ్యక్షుడు డి.అరవిందరాయుడు, ప్రతినిధులు ఉప్పలయ్య, మనోహరాచిరి, జి.వెంకన్న, గాదె వెంకటేశ్వర్లు బయ్యాని రాజు, కూరెళ్ల యాకస్వామి, దర్శనం వెంకన్న, కోమటి మత్స్యగిరి పాల్గొన్నారు. శాఖా గ్రంథాలయంలో కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మోత్కూరు డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షులు ఎం.బ్రహ్మచారి ప్రధాన కార్యదర్శి కలిమెల నర్సయ్య, అవిశెట్టి అవిలుమల్లు, స్వామిరాయుడు, కోమటి మత్స్యగిరి, మర్రి ఆనందం, చేతరాశి వెంకన్న, కె.సత్తయ్య, కోమటి జనార్దన్, చిలుకమర్రి బాబుచారి, కొయ్యలకారి జహంగీర్, షర్ఫోద్దిన్ పాల్గొన్నారు.

**వలిగొండ :** మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

**సంస్థాన్ నారాయణపురం:** మండల కేంద్రంలోని గ్రంథాలయంలో మంగళవారం ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయం అధ్యక్షుడు అందోజు నాగభూషణం, రాములు, స్వప్న, లావణ్య, రేణుక, రాణీ, మహేశ్వరి, స్పందన, శివాని, పూజ, పద్మ, ధనమ్మ, స్వాతి, స్పందన, వనిత పాల్గొన్నారు.

**రామన్నపేట :** మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో మంగళవారం కాళోజీ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంపీడీఓ రాములు, ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలల ప్రధానాచార్యులు డాక్టర్ రాహత్‌ఖానం, చంద్రముఖి జగదీష్, ఎంపీఓ రవూఫ్‌అలీ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, మండల విద్యాధికారి జి.జ్యోతి, తెలుగు శాఖ అధ్యక్షుడు కృష్ణకౌండిన్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసూనాదేవి పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, ఏవో రవీందర్, దీప, హనుమాన్‌ప్రసాద్, రేణుకుమార్, కవిత తదితరులు పాల్గొన్నారు.

**రాజాపేట :** ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతిని మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిత, ఆర్ఐలు రమేష్, జూనియర్ అసిస్టెంట్ ఉపేందర్, ఏఎస్ఓ శ్రీకాంత్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది రవి, శ్రీను, రాజశేఖర్, సురేఖ, సరస్వతి, ఆనంద్, ఆపరేటర్లు, చంద్రశేఖర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

**బొమ్మలరామారం :** ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి ఎంపీడీవో రాజా త్రివిక్రమ్ నివాళులర్పించారు. మండలంలోని తిమ్మాపూర్ జెడ్పీ హై స్కూల్‌లో కాళోజీ జయంతిని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో శ్రీలక్ష్మి, సూపరింటెండెంట్ గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, తిమ్మాపూర్ జెడ్పీ హై స్కూల్ ఇంచార్జ్ హెడ్మాస్టర్ పట్టాభి సీతారాం రెడ్డి, పల్నాటి కృష్టారెడ్డి, ఆంజనేయులు, రమేష్, ఉపేంద్ర, పవన్ ,విద్యాసాగర్, శ్రీనిజ పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం అమల్లోకి తేవాలి

**చౌటుప్పల్ :** న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమల్లోకి తీసుకురావాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటాచలపతి డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కోర్టులో నల్లగొండకు చెందిన న్యాయవాది సురేష్‌బాబుపై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం చౌటుప్పల్ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిపరంగా కేసులు వాదిస్తున్న న్యాయవాదులపై దాడులు సరికాదన్నారు. దాడులకు పాల్పడే నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు నిత్యాకృత్యంగా మారుతున్నా ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు రాపోలు వేణు, పడమటి మహిపాల్ రెడ్డి, శ్రీశైలం, ఖయ్యూం, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, నర్సింహ్మారెడ్డి, తడక మోహన్, జంగయ్య, రవీందర్, భరత్‌చంద్ర, శ్రీకాంత్, విజయ్ పాల్గొన్నారు.

**ఆలేరు:** న్యాయవాదుల రక్షణ చట్టం అమల్లోకి తేవాలని అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఐలు) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. నల్గొండ, హైదరాబాద్‌లో న్యాయవాదులు వెంకటేష్, జాకీర్‌లపై దాడులను ఖండిస్తూ మంగళవారం ఆలేరు పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కోర్టు ఎదుట న్యాయవాదులు నిరసనకు దిగారు. ఈ ఈకార్యక్రమంలో ఐలు జిల్లా సహాయ కార్యదర్శి సీసా శ్రీను,న్యాయవాదులు బొడ్డు కిషన్, కేవీ ప్రసాద్, బద్దం నర్సింహ రెడ్డి, తోటకూర రాజు, గ్యార పోశెట్టి, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : విధులు బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

## చేనేత కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

• ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆలేరు:** చేనేత కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణంలో నిర్వహించిన చేనేత కార్మికుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం మాదిరిగా వేరే రాష్ట్రాలకు కాకుండా స్థానిక చేనేత కార్మికులకే బతుకమ్మ చీరల తయారీ, తదితర ఉపాధి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. చేనేత కార్మికులు అధైర్యపడొద్దని, వారికి అండగా ఉంటామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చేనేతలకు అవసరమైన చోట అవకాశం కల్పిస్తామన్నారు. ఆలేరు మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు చింతకింది మురళి తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్ మురళికి పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

## రైతుల సంక్షేమమే ధ్యేయం

**ఆత్మకూరు(ఎం):** రైతుల సంక్షేమమే పీఏసీఎస్ ధ్యేయమని చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి అన్నారు. మంగళవారం పీఏసీఎస్ పాలక వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలక వర్గం ఆరు నెలల పొడిగింపు సంబంధించిన ఉత్వర్వులను డైరెక్టర్లకు అందజేశారు. యూరియా పంపిణీలో అవకతవకలకు పాల్పడిన క్లర్క్ ను విధుల నుంచి తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడార. ఈ సమావేశంలో వైస్ గందమల్ల జహంగీర్, డైరెక్టర్లు నోముల వెంకట్‌రెడ్డి, ఎగ్గిరి యాదగిరి, పంజాల వెంకటేష్, మల్లెల రామచంద్రయ్య, వనం శ్రీరాములు, తండ నర్సింహ, వనం యాదయ్య, పుట్ట నిర్మల, సీఈఓ యాస కిరన్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరును నియోజకవర్గం చేయాలని రాస్తారోకో

**మోత్కూరు :** మోత్కూరును నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు, మూటకొండూర్ మండలాలను అనుసంధానంగా చేస్తూ మోత్కూరును నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గం ఏర్పాటు కావడానికి మోత్కూరుకు అన్ని రకాల అర్హతలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షుడు శివార్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు ఎం.బ్రహ్మచారి, కురుమేటి యాదయ్య, మర్రి కమల్‌నాథ్, మనోహరాచారి, బత్తిని ప్రభాకర్, బత్తిని ప్రవీణ్, దేవస్వామి, బత్తిని తిరుమలేష్, మన్నె చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న నాయకులు

## గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శనను జయప్రదం చేయాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డాక్టర్ గున్నా రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజు తదితరులు

**చౌటుప్పల్ :** గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో మంగళవారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని అక్టోబర్ 10నుంచి 13వరకు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగే వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేడుకల్లో మహాత్మాగాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సుతో పాటు స్వదేశీ మేళా, గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోటి స్వదేశీ మొక్కల పెంపకం, చేనేత, ఖాదీ వస్త్రాల ప్రదర్శన, సాహిత్య పుస్తక, చిత్రాల ప్రదర్శన ఉంటుందన్నారు. మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీబీ.కృష్ణారావు, ప్రదానకార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, మండల ప్రదానకార్యదర్శి డాక్టర్ ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత, ప్రతినిధులు బొబ్బిళ్ల సంధ్య, ముటుకుల్లోజు నీరజ, వనం మమత, ఝాన్సీరాణి, జయశ్రీ, అండాలు,సువర్ణ, రమ, అనూష, రాధిక పాల్గొన్నారు.

## ఫొటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేయాలి

**బొమ్మలరామారం:** ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోగ చంద్రశేఖర్, చిల్ల హరి రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ట్రేడ్ ఎక్స్‌పో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తునికి ధశరధ, యామల అప్పల రెడ్డి, చిలువేరు ప్రవీణ్, దాసరి సాయి కుమార్, పబ్రై సాయి ప్రసాద్, పండుగ నగేష్ పాల్గొన్నారు.

**మోటకొండూర్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో మంగళవారం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫొటో ట్రేడ్ ఎక్స్ పో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యామల అప్పలరెడ్డి, చంద్రశేఖర్, హరిరెడ్డి, తునిక దశరథ, చంద్రశేఖర్ గౌడ్, పురుమ తిరుమలేష్, విక్రమ్ పాల్గొన్నారు.



బొమ్మలరామారం : పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఫొటో, వీడియో గ్రాఫర్లు

### సెల్ టవర్ నిర్మాణం ఆపాలని వినతి

**భువనగిరిటౌన్ :** మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని కోరుతూ కాలనీవాసులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ రామలింగంకు వినతిపత్రం అందజేశారు.

**విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి**

**చౌటుప్పల్ :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఈఓ గురువారావు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని ముస్కు మధుసూదన్‌రెడ్డి వ్యాయామ కళాశాలలో నిర్వహించిన ఎస్జీఎఫ్ మండల స్థాయి పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, కృష్ణమూర్తి, అంజలి, శ్యామల, సునీత, శ్రీదేవి, రమణ, కిరణ్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండస్థాయి క్రీడా పోటీలను మంగళవారం ఎంఈఓ భాస్కర్ ప్రారంభించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రహిసున్నీసా భేగం, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు

## సంక్షిప్త సమాచారం

తదితరులు పాల్గొన్నారు.

**వేశ్య గృహాలు లేకుండా చూడాలని వినతి**

**యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పట్టణంలో గల వేశ్య గృహాలు లేకుండా చూడాలని కోరుతూ కొత్త గుండ్లపల్లి, యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన పలువురు మంగళవారం ఏసీపీ శ్రీనివాస్‌నాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని గణేష్ నగర్, సుభాష్ నగర్ ప్రాంతాల్లో వేశ్య గృహాలు ఉండడంతో ఆలయ పవిత్రకు భంగం కలుగుతుందన్నారు. వినతిప్రతం అందజేసిన వారిలో జోగయ్య, గుండ్లపల్లి భరత్, బందారపు భిక్షపతి, ఎరుకల హేమేందర్, శ్రీధర్, మహేందర్, బండి అనిల్, వెంకటేష్, మణితేజ పాల్గొన్నారు.

**మట్టి తరలిస్తున్న టిప్పర్ పట్టివేత**

**రాజాపేట :** ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న టిప్పర్‌ను మంగళవారం పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. వివరాల ప్రకారం.. మండలంలోని బొందుగుల గ్రామ రెవెన్యూ పరిధి నుంచి ఆలేరు మండలం కొలనుపాక మధిర గ్రామం రాజనగరంలో గల ఓ వెంచర్‌కు టిప్పర్‌లో మట్టిని తరలిస్తున్నారు. మట్టి తరలింపులో ఎలాంటి అనుమతులు లేకపోవడంతో టిప్పర్‌ను, జేసీబీని పోలీస్ స్టేషన్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

**ఫ్రీ ప్రైమరీ స్కూల్స్‌ను రద్దు చేయాలి**

**భూదాన్‌పోచంపల్లి :** ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఫ్రీ ప్రైమరీ స్కూల్స్‌ను రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మంచాల మధు, అంగన్‌వాడీ టీచర్లు జంగమ్మ, వసంత, పారిజాత, ప్రమీల, మంగ, ఉమ, జయలక్ష్మి, శివరాణి, సువర్ణ, అరుణ, పద్మ, పుష్ప, శోభ తదితరులు పాల్గొన్నారు.

**సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ**

**చౌటుప్పల్ రూరల్:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తుందని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు చింతల సుదర్శన్ అన్నారు.సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా చిన్నకొండూరు గ్రామంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో బోయ యాదయ్య,కొంతం శ్రీనివాస్ రెడ్డి,ఆవనగంటి భారతమ్మ, నాయకులు చెరుకు రమేష్,జంగయ్య,కొంతం క్రిష్టారెడ్డి,గరిసె భద్రమ్మ,మాంద్ర పద్మ పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

**ఆలేరురూరల్ :** మండల కేంద్రంలో మంగళవారం కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు ఆ ధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కొరుకొప్పుల కిష్టయ్య, గౌరవ అధ్యక్షుడిగా మిట్ట శంకరయ్య, కార్యదర్శిగా దూపటి వెంకటేష్, ఆఫీసు బేరర్లుగా సూదగాని సత్యరాజయ్య, పూజారి కుమారస్వామి, నల్ల తులసయ్య, మాటూరి కృష్ణమూర్తి, బండి రాములు, దూసరి మురళీధర్, మహేష్, దంతూరి వెంకటేష్, కొంతం కృష్ణమూర్తి, బండి నరేందర్, దూడల శ్రీనివాస్, గడ్డమీది సత్తయ్య, భీమగాని నర్సయ్య, కార్యవర్గ సభ్యులుగా కోటగిరి బాలరాజు, బైరి మహేందర్, తండా మధు, తండా ఉప్పలయ్య, నామాల కృష్ణమూర్తి, గనగాని మల్లేశం, సూదగాని సురేష్, గడ్డమీది సాయినాథ్‌ను ఎన్నుకున్నారు.

### వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**బొమ్మలరామారం :** కార్పొరేట్ ఆస్పత్రులు ఏర్పాటు చేసే ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ బుగ్గ శ్రీశైలం అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ జెడ్పీ హై స్కూల్‌లో రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సుధీర్ బాబు, వైస్ చైర్మన్ సుధాకర్‌ల మార్గదర్శకత్వంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ మంగళవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి రఘువీర్, జాయింట్ సెక్రటరీ వాసుదేవ్,చీఫ్ కో ఆర్డినేటర్ సావిత్రి, ఎంఈవో రోజారాణి, ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయురాలు పగిడిపల్లి నిర్మల జ్యోతి, మాజీ సర్పంచ్ మోటే గట్టయ్య, జితేందర్ రెడ్డి, యావపూర్ రాజు నాయక్, కళ్లెం సుమంత్ రెడ్డి, మైలారం జంగయ్య పలువరు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**వడాయిగూడెంలో వైద్య శిబిరం**

**భువనగిరి:** మండలంలోని వడాయిగూడెం గ్రామంలో బొల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ యామిని శృతి, ఎంఎల్ హెచ్‌పీ డాక్టర్ మురళీమోహన్, రమాదేవి, రేణుక, ఉమాదేవి, కార్యదర్శి అమని తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ



సైకిళ్లు అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

**గుండాల :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఐదుగురు విద్యార్థినులకు మంగళవారం రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎంపల్లి బుచ్చిరెడ్డి సహకారంతో సైకిళ్లను అందజేశారు. అదేవిధంగా పాఠశాలకు కంప్యూటర్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అడ్వకేట్ ఎం.ఎ.రహీమ్, గడ్డం జ్ఞానప్రకాష్ రెడ్డి, కొండల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, బాలరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### డిజిటల్ బోధనతో విద్యార్థులకు మేలు

**రామన్నపేట :** డిజిటల్ బోధనతో విద్యార్థులకు మేలు జరుగుతుందని మండల విద్యాధికారి జి.జ్యోతి అన్నారు. మంగళవారం రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిజిటల్ లెర్నింగ్ ఇన్ సర్వీస్ ట్రైనింగ్‌పై ఏర్పాటు చేసిన కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. డిజిటల్ బోధన ద్వారా విద్యార్థుల సామర్థ్యం పెంచడానికి ఉపాధ్యాయులు శాయశక్తులా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు రవి, శ్రీనివాసరావు, హరికిషన్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### 108లో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం

**రాజాపేట :** పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను 108లో దవాఖానాకు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే ప్రసవించిన సంఘటన మంగళవారం రాజాపేట మండలంలో జరిగింది. వివరాల ప్రకారం.. మండలంలోని నమిల మదిర గ్రామం పిట్టలగూడెం గ్రామానికి చెందిన గర్భిణీ శాలమ్మ పురిటినొప్పులతో బాధపడుతుండగా 108కు సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది ఆమెను అక్కడ నుంచి మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం జనగామ తరలిస్తుండగా మార్గమధ్యలో అంబులెన్స్‌లోనే ప్రసవించింది. మగ శిశువు జన్మించగా తల్లి బిడ్డ ఇద్దరూ క్షేమంగానే ఉన్నారని.. జనగామ ఆస్పత్రిలో చేర్పించామని ఈఎంటీ సుభాష్, పైలట్ శంకర్ తెలిపారు.

### తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**ఆలేరురూరల్ :** తమ భూమిని తమ పేరున కాకుండా ఇతరుల పేరున అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపిస్తూ మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన కూరెళ్ల చక్రమ్మ తన కుటుంబసభ్యులు కూరెళ్ల ఆంజనేయులు, గాయత్రి, అజయ్‌తో కలిసి మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెట్రోల్ డబ్బాతో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త మధుసుదన్, మామ కూరెళ్ల వీరయ్య మృతి చెందారని.. మామ పేరున సర్వే నెంబర్ 557లో 8 గుంటలు భూమి ఉందని ఆ. భూమిని పౌతీ చేయాలని 8 నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నా ఇంతవరకు అధికారులు పౌతి చేయకుండా మరోకరికి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. తహసీల్దార్ ఆంజనేయులు వచ్చి న్యాయం చేస్తామని నచ్చజెప్పడంతో నిరసన విరమించారు.